ఆదివారం 06-10-2024

# ముందడుగు

దినపత్రిక


సంపుటి: 1, సంచిక: 477 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



తుపాకీ తూటాలతో దద్దరిల్లిన దండకారణ్యం

మిగతా 2లో




ఒకేసారి 1.20 లక్షల మంది యాత్రికులకు అన్నప్రసాదం

మిగతా 3లో



ఏడాదిలో నెల మాత్రమే దొరికే స్వీట్

మిగతా 4లో



ముందడుగు సెల్ఫీ కాంటెస్ట్

మిగతా 5లో



# డ్రగ్స్ సొమ్ముతోనే ఎన్నికల్లో పోటీ

## కాంగ్రెస్‌ను అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోంది

### కాంగ్రెస్ పార్టీపై మండిపడిన ప్రధాని మోడీ

**ముందడుగు మహారాష్ట్ర:**

డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో రూ.వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో ఓ కాంగ్రెస్ నేత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం మహారాష్ట్రలోని వాసింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ డ్రగ్స్ కేసు గురించి ప్రస్తావించారు.

మిగతా 2లో



# రాష్ట్రాలకు చెప్పే ఓపిక నశించింది

## మీకు చివరి అవకాశం ఇస్తున్నాం

### తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు

**ముందడుగు జాతీయం:**

వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. "ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది.

మిగతా 2లో

# 4 కార్పొరేషన్లుగా గ్రేటర్ హైదరాబాద్

**ముందడుగు హైదరాబాద్:**

గ్రేటర్ హైదరాబాద్ పరిధి విస్తరించి, నాలుగు ముక్కలు కానున్నది. ఔటర్ రింగు రోడ్డును సరిహద్దుగా చేసుకొని ఏర్పాటు చేయనున్న హైదరాబాద్ మహానగరాన్ని పరిపాలనా సౌలభ్యం, నిధుల లభ్యత కోసం ఒకటే కార్పొరేషన్ కాకుండా ఒకేసారి 4 కార్పొరేషన్లుగా ఏర్పా టు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న ది. ఓఆర్ఆర్ లోపల ప్రస్తుతం జీహెచ్ఎంసీతో పాటు శివారు ప్రాంతాల్లో ఏడు మున్సిపల్ కా ర్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలను కలిపి కొత్తగా 4 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు చే యాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. ఓఆర్ఆర్ లోపల ఉన్న గ్రామ పంచాయతీలను సైతం పక్కనే ఉన్న ము న్సిపాలిటీల్లో విలీనం చేయడంతో ఈ ప్రక్రియ మరింత వేగం పుంజుకున్నది. సుమారు 51 గ్రామపంచాయతీలను విలీనం చేసినట్లు ప్రభు త్వం ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తు తం జీహెచ్ఎంసీ పదవీకాలంతో పాటు శివారు ప్రాంతాల్లోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలకు ఈ ఏడాది చివరి వరకు గడువు ఉండటంతో ఈ లోపే గ్రేటర్ హైదరాబాద్‌ను ఎన్ని భాగాలు చేయాలో నిర్ణయించనున్నారు. ఇదే విషయమే ఇటీవల మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌ను 4 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తామని, నలుగురు మేయర్లు వస్తారని ప్రకటించడంతో మరింత స్పష్టత వచ్చింది.



### 4 కార్పొరేషన్ల పేర్లపై కసరత్తు..

ప్రస్తుతం ఉన్న జీహెచ్ఎంసీ పరిధిలోకి ఓఆర్ఆర్ లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను విలీనం చేసిన తర్వాత 4 కార్పొరేషన్లుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టిం ది. ఓఆర్ఆర్ లోపలి భాగంగా ఉన్న మొత్తం ప్రాంతాన్ని 4 కార్పొరేషన్లు అంటే... హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్, శంషాబాద్ పేర్లతో నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పా టు చేస్తే అన్ని విధాలా సహేతుకంగా ఉంటుందనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం.

ముందడుగు
ఆదివారం, 06-10-2024, హైదరాబాద్

# డ్రగ్స్ సొమ్ముతోనే ఎన్నికల్లో పోటీ

(మొదటి పేజీ తరువాయి)

యువతను కాంగ్రెస్ పార్టీ మాదకద్రవ్యాల వైపు నెట్టి.. ఆ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని భావిస్తోందని ఆరోపించారు.

కాంగ్రెస్‌ను అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోందని..ఆ పార్టీ ప్రమాదకరమైన అజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు. భారతదేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారు భావిస్తారని ఆరోపించారు.

మహారాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ స్థానికంగా ఉన్న జగదాంబ మాత ఆలయంలో పూజలు చేశారు. అనంతరం సంత్ సేవా లాల్ మహారాజ్ సమాధి వద్దకు వెళ్లి సంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రో లైన్‌ను ప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదల చేశారు. దీని ద్వారా సుమారు 9.4 కోట్ల మంది రైతులకు సుమారు రూ.20,000 కోట్ల సహాయం అందింది.

# రాష్ట్రాలకు చెప్పే ఓపిక నశించింది

(మొదటి పేజీ తరువాయి)

మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది" అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈశ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# తుపాకీ తూటాలతో దద్దరిల్లిన దండకారణ్యం


## పోలీసుల పక్కా వ్యూహం.. రెండురోజుల ఆపరేషన్..

## ఆపరేషన్‌లో 1500 మంది పోలీసులు

## ప్రాణాలు కోల్పోయిన 36 మంది మావోయిస్టులు

ముందడుగు ఛత్తీస్‌గఢ్:

తుపాకీ తూటాలతో దండకారణ్యం దద్దరిల్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ నారాయణ్‌పుర్ సరిహద్దులో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 36 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ భారీ ఆపరేషన్ గురించి కీలక వివరాలను పోలీసు ఉన్నతాధికారులు మీడియాకు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)కి చెందిన 1500 మంది పోలీసులు పాల్గొన్నట్లు దంతెవాడ అడిషనల్ ఎస్పీ ఆర్కే బర్మన్ తెలిపారు. పక్కా వ్యూహంతో రెండు రోజుల పాటు ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించారు. అక్టోబరు 3 ఉదయమే ఆపరేషన్ ప్రారంభించినట్లు చెప్పారు. మావోయిస్టులకు చెందిన కంపెనీ నెంబర్ 6, తూర్పు బస్తర్ డివిజన్ దళాలు గవాడి, థుల్‌థులి, నెందూర్, రెంగవయా గ్రామాల్లో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం వచ్చిందని, దానిని రూఢీ చేసుకున్న తర్వాత ఆపరేషన్ చేపట్టామని తెలిపారు.



ఆపరేషన్ చేపట్టేందుకు భద్రతాబలగాలు తీవ్రంగా శ్రమించాయి. మావోయిస్టుల కంట పడకుండా ఎత్తైన కొండ ప్రాంతానికి చేరుకునేందుకు 10 కి.మీ మేర ద్విచక్రవాహనాలపై వెళ్లి, ఆ తర్వాత 12 కి.మీ మేర నడవాల్సి వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. నెందూర్, థుల్‌థులి గ్రామాల్లో చీకటి పడేవరకు కొనసాగాయి. శుక్రవారమే 28 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. శనివారం మరో 3 లభ్యమయ్యాయి. ఈ ఆపరేషన్‌కు సెంట్రల్ రిజర్వ్ పోలీసు బలగాలు కూడా సహకారం అందించాయి." అని ఆర్కే బర్మన్ వెల్లడించారు.

# మూసీ నిర్వాసితులకు అండగా ఉంటాం

## బఫర్‌జోన్‌లో ఉన్నవాళ్లకు ప్రత్యామ్నాయం చూపిస్తాం.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

ముందడుగు తెలంగాణ:

మూసీ నిర్వాసితులకు అండగా ఉంటామని, బఫర్‌జోన్‌లో ఇళ్లు ఉన్నవాళ్లకు కూడా ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఫాంహౌస్‌లను కాపాడుకునేందుకే కొందరు పేదలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ప్రత్యామ్నాయం అడిగితే చెప్పే స్థితిలో రెచ్చగొట్టేవారు లేరని చెప్పుకొచ్చారు. మూసీ అంశం పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు రేవంత్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ బీఆర్ఎస్ ను టార్గెట్ చేసారు. మూసీ నిర్వాసితుల కోసం బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ నిధిగా ఉన్న రూ 1500కోట్లలో రూ 500 కోట్లు ఇవ్వచ్చు కదా అని వ్యాఖ్యానించారు. మూసీ నిర్వాసితులకు రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమని, చెరువులు, నాలాలు పోయి, చివరకు మూసీ కూడా పోతే నగరానికి వరద పోటెత్తితే వరదను భరించే దారి ఏముందని ప్రశ్నించారు. చెరువుల ఆక్రమణలతో మన బతుకులు సర్వనాశనం అవుతాయని హెచ్చరించారు.



ముందడుగు
ఆదివారం, 06-10-2024, హైదరాబాద్

# హైడ్రా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపిన గవర్నర్

## రాజ్ భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల





**ముందడుగు హైదరాబాద్:**

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కి విస్తృతాధికారాలు కల్పిస్తూ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది.

ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివృత్తి చేయడంతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు.

చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తుల్ని సంరక్షించడంతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు కురిసినప్పుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపక శాఖ సేవలకు ఎన్‌వోసీ జారీచేయడం తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎం.ఎస్ 99 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది.

# ఒకేసారి 1.20 లక్షల మంది యాత్రికులకు అన్నప్రసాదం

## తిరుమలలో ఆధునాతన వంటశాల ప్రారంభం

## ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు

**ముందడుగు తిరుపతి:**



తిరుమల తిరుపతి దేవస్థానంలో పాంచజన్యం విశ్రాంతి భవనం వెనుక వైపున ఔటర్ రింగ్ రోడ్డు ప్రక్కన అధునాతనమైన వంటశాల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. తిరుమలలో కేంద్రీకృత వంటశాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. సుమారు రూ. 13.45 కోట్ల వ్యయంతో రూపొందించిన వంటశాల 37,245 చ. అడుగుల విస్తీర్ణంలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేశారు. వంట, ఆహార ధాన్యాలు, కూరగాయలు, పాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో, మొదటి అంతస్తులో ఆహారం తయారీ, ఆవిరి ఆధారిత వంట, ఎల్పీజీ ద్వారా నడిచే బాయిలర్లు, ఒక ఎగ్జాస్ట్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఈ అధునాతన వంటశాలలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వారాంతపు సెలవులు, యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ కొత్త కేంద్రీకృత వంటశాలలో 1.20 లక్షల మంది యాత్రికులకు అన్నప్రసాదాలు తయారు చెయ్యడానికి అవకాశం ఉంది.

సుమారు 1.20 లక్షల మంది భక్తులకు పులిహోర, సాంబర్, రైస్, పొంగల్, ఉప్మా సిద్ధం చేసి సీఆర్ఓ వద్ద ఇప్పటికే ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందించడానికి ప్రణాళిక రూపొందించారు. ఈ అన్నప్రసాదాలను సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్, పీఏసీ I, రామ్ బాగీచా విశ్రాంతి భవనం వద్ద వున్న బస్ స్టాండ్, ఔటర్ క్యూ లైన్ల వెంట ఫుడ్ కౌంటర్లలో పంపిణీ చేస్తారు. అత్యాధునిక వంటశాల ఏర్పాటు చేసిన తరువాత భక్తుల రద్దీ ఎంత ఎక్కువ అయినా ఇబ్బందులు లేకుండా అన్నప్రసాదాలు అందించడానికి అవకాశం ఉంటుందని టీటీడీ అధికారులు అంటున్నారు.

# రికార్డ్ బుకింగ్ నమోదైన ఎంజీ విండర్ ఈవీ

**ముందడుగు హైదరాబాద్:**



2024న ఉదయం 7:30 గంటలకు బుక్కింగ్స్ ప్రారంభమైన నిముషాలలోనే భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ సియూవీ, ఎంజీ విండ్సర్ యూవీకి కస్టమర్ల నుండి అనూహ్యమైన ప్రతిస్పందన లభించింది. 24 గంటల లోగా, కంపెనీ 15,176 బుక్కింగ్స్ సంపాదించింది, అలాంటి విజయం సాధించిన ఎంజి విండ్సర్ ను భారతదేశపు 1వ ప్యాసింజర్ ఈవిగా చేసింది. ఈ సాధించిన విజయం భారతదేశపు మార్కెట్ లో ఫోర్‌వీలర్ ఈవీల కోసం పెరుగుతున్న డిమాండ్ ను మరియు ఎలక్ట్రిక్ సంచారం వైపుగా మార్పును సూచిస్తోంది. సతీందర్ సింగ్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా దీని గురించి వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు, "ఎంజి విండ్సర్ ను మనస్ఫూర్తిగా స్వీకరించిన మరియు కేవలం ఒక రోజులోనే 15,176 బుక్కింగ్స్ మైలురాయికి చేరుకోవడానికి కారణమైన కస్టమర్లకు మేము ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు.

# గుర్రంపై వచ్చి ఓటు వేసిన ఎంపీ జిందాల్

## హర్యానాలో బిజెపి గెలుస్తుందని ధీమా వ్యక్తం

**ముందడుగు హర్యానా:**



హర్యానాకు చెందిన బీజేపీ ఎంపీ నవీన్ జిందాల్ గుర్రంపై పోలింగ్ కేంద్రానికి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కురుక్షేత్ర ఎంపీ అయిన నవీన్ జిందాల్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. శుభపరిణామంగా భావించి గుర్రంపై స్వారీ చేస్తూ పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేసినట్లు తెలిపారు. తన తల్లి సావిత్రి జిందాల్ హిసార్ నుంచి పోటీ చేస్తున్నదని ఆయన చెప్పారు. హిసార్ కోసం చాలా చేయాలని ఆమె కోరుకుంటున్నదని తెలిపారు. అయితే తమ ప్రతినిధిగా ఎవరు ఉండాలో అన్నది హిసార్ ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు.

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంపై నవీన్ జిందాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీని ఆశీర్వదిస్తారని తెలిపారు. 'ప్రజల్లో చాలా ఉత్సాహం ఉంది. వారు ఈ రోజు ఓటు వేయడం చాలా సంతోషంగా ఉంది. హర్యానా ప్రజలు ధైర్యవంతులు, అవగాహన ఉన్న వారని నేను విశ్వసిస్తున్నా. బీజేపీకి ఆశీస్సులు అందజేసి ఆశీర్వదిస్తారు. నయాబ్ సింగ్ సైనీ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు' అని అన్నారు.

ముందడుగు
ఆదివారం, 06-10-2024, హైదరాబాద్

కాంటినెంటల్ హాస్పిటల్‌కు

# ఎక్సలెన్స్ అవార్డు

## జిస్పార్క్ 2024 వేడుకలో అవార్డు బహుకరణ




ముందడుగు హైదరాబాద్:

హైదరాబాద్‌కు చెందిన కాంటినెంటల్ హాస్పిటల్స్‌కు హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన ప్రతిష్ఠాత్మక జిస్పార్కక్ 2024 వేడుకలో బెస్ట్ హాస్పిటల్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ & కంట్రోల్ మరియు యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్‌షిప్‌లో అత్యుత్తమంగా గుర్తించబడినందుకు, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను అమలు చేస్తున్నందుకు ఈ విజయాన్ని సాధించింది.

ఈ అవార్డును కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి, కాంటినెంటల్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ రఘు ఎన్ రెడ్డికి జిస్పార్క్ చైర్మన్ డాక్టర్ రంగారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ బిజె రావు అందజేశారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఛాన్సలర్ కో చైర్, జిస్పార్క్ డాక్టర్ బిఆర్ షామన్న, కో చైర్ ఆర్ గోవింద్ హరి ఇతర జిస్పార్క్ సభ్యులు పాల్గొన్నారు. గత 3 రోజులుగా శిల్ప కళా వేదికలో 140 దేశాల నుండి వచ్చిన ప్రతినిధులతో జరుగుతున్న జిస్పార్క్ కార్యక్రమం శనివారంతో ముగిసింది.

# ఏడాదిలో నెల మాత్రమే దొరికే స్వీట్

## ఈ ఖజ్లా స్వీట్ కోసం ప్రజలు పడిగాపులు

## దసరా నెల మాత్రం తయారు చేస్తారు

ముందడుగు ప్రత్యేకం:

మన దేశంలో ఒక ప్రత్యేకమైన స్వీట్ ఉంటుంది.. ఈ స్వీట్ ఏడాదిలో అది కూడా దసరా సమయంలో ఒక నెల మాత్రమే అందుబాటులో దొరుకుతోంది. ఈ స్వీట్ కోసం ప్రజలు కొన్ని నెలలకు ముందు నుంచే కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటారు. ఈ స్వీట్ ఎందుకు అంత ప్రసిద్ధి ఒకసారి తెలుసుకుందాం..



### సంప్రదాయ పద్ధతుల్లో తయారు..

ఈ స్వీట్ ను అందరూ తయారు చేయలేరు. తరతరాలుగా ఇందులో ప్రావీణ్యం సంపాదించిన ఉత్తరప్రదేశ్‌లోని ప్రత్యేక వంట వారితో దీనిని తయారు చేయిస్తారు. ఈ స్వీట్‌ని సంప్రదాయ పద్ధతుల్లో తయారుచేస్తారు. ఇది చాలా సమయం, కృషిని తీసుకుంటుంది. దీన్ని తయారు చేయడానికి ప్రధానంగా పిండి, నెయ్యి, నూనె, చక్కెరను ఉపయోగిస్తారు. దీని కారణంగా దాని పొరలు చాలా స్ఫుటంగా, రుచిగా ఉంటాయి. మూడు నుండి నాలుగు రకాల ఖజ్లా స్వీట్లను తయారు చేస్తారు. వీటిలో తీపి, ఉప్పు, మావా, సాదా ఖజ్లా ఉన్నాయి. దీన్ని సిద్ధం చేయడానికి గంటల కొద్దీ కష్టపడాల్సి వస్తుందని శిల్పకారుడు విక్రమ్ సింగ్ స్థానిక 18కి తెలిపారు. తద్వారా ప్రతి పొర మరియు రుచిని వివరంగా అనుభవించవచ్చు. ఖజ్లా కేవలం స్వీట్ మాత్రమే కాదు, ఇది చేతివృత్తుల వారి కళ మరియు వారి తరాల కృషి ఫలితం. మేకింగ్ ప్రక్రియలో అడుగడుగునా సంప్రదాయ పద్ధతులను అనుసరిస్తారు, ఈ స్వీట్‌ను ప్రత్యేకంగా మరియు విలక్షణంగా మారుస్తుంది.

### స్వీట్ రేటు తక్కువే...

సంవత్సరంలో 1 నెల మాత్రమే అందుబాటులో ఉంటుంది ఖాజ్లా మిఠాయిల ప్రత్యేకత ఏంటంటే.. ఏడాదికి ఒకసారి దసరా సమయంలో మాత్రమే మార్కెట్‌లో దొరుకుతుంది. ఈ పరిమిత కాలం కారణంగా, ప్రజలు దీనిని రుచి చూసే ఏ అవకాశాన్ని వదులుకోరు. భరత్‌పూర్‌లోని మార్కెట్‌లోకి ఈ స్వీట్ వచ్చినప్పుడు, దాని డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది, దానిని కొనుగోలు చేయడానికి పొడవైన క్యూలు ఏర్పడతాయి. విశేషమేమిటంటే ఖజాలా స్వీట్ భరత్‌పూర్‌లో ప్రసిద్ధి చెందిన స్వీట్, అయితే దీనిని తయారు చేసే వారు ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు. మార్కెట్‌లో ఖజాలా స్వీట్స్ ధరలు మారుతూ ఉంటాయి. ఈ స్వీట్ కిలో ₹ 100 నుండి ₹ 300 వరకు లభిస్తుంది. ఇది మీ అభిరుచిని సంతృప్తిపరచడమే కాకుండా చేతివృత్తుల వారి శ్రమ మరియు సంప్రదాయాన్ని మీరు అనుభవించేలా చేస్తుంది.




# శ్రీ ఆకాశ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

ముందడుగు హైదరాబాద్:

తెలంగాణ సంస్కృతిలో భాగమైనా బతుకమ్మ పండుగను శ్రీ ఆకాశ్ జూనియర్ కళాశాల డైరెక్టర్ శ్రీనువాస్, లెక్చరర్స్ ఆషా పర్వీన్, మౌనిక, రేఖ, స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బర్కత్ పుర కళాశాలలో జరిగిన బతుకమ్మ వేడుకలలో లెక్చరర్స్ బృందంతో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి గౌరవించాలని చెపుతూ, బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు. కులమతాలకు అతీతంగా వేడుకలలో లెక్చరర్స్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# అర్చరీలో డిపిఎస్ విద్యార్థులకు బంగారు పతకాలు

ముందడుగు హైదరాబాద్:

జాతీయ స్థాయి అర్చరీ చాంపియన్ షిప్ లో ఘట్ కేసర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. కొల్లూరులో జరిగిన ఇంటర్ డిపిఎస్ జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ లో కోచ్ ఎ. గణేష్ అద్వర్యంలో డిపిఎస్ ఘట్‌కేసర్ స్కూల్ విద్యార్థులు ఇండియన్ రౌండ్ అండర్ 15 కేటగిరీలో అఖిలేష్, హర్షవర్ధన్, భూపేందర్ 3బంగారు పతకాలు సాధించారు. రిక్యూర్ రౌండ్ అండర్ 15 కేటగిరీలో సహస్ర 1 గోల్డ్ మెడల్ సాదించారు. ఇండియన్ రౌండ్ అండర్ 13 కేటగిరీలో డి. స్నేహిత్ రావు 1కాంస్య పతకం సాధించారు. మొత్తం 4 బంగారు పతకాలు మరియు 1 కాంస్య పతకం సాధించారు. ఘట్ కేసర్ డిపిఎస్ విద్యార్థులు అర్చరీలో ప్రతిభను చాటి పతకాలు సాధించడంపై పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



ముందడుగు
ఆదివారం, 06-10-2024, హైదరాబాద్

ముందడుగు సెల్ఫీ కాంటెస్ట్

# బతుకమ్మ చిత్రాలు...

ముందడుగు తెలంగాణ:

ముందడుగు పౌండేషన్, సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేను- నా బతుకమ్మతో సెల్ఫీ కాంటెస్ట్ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన మహిళల బతుకమ్మ చిత్రాలు.. మీరు మీ బతుకమ్మతో సెల్ఫీ పంపాలనుకుంటే 9491114616 నంబర్ కు వాట్సప్ చేయగలరు. మీ ఫోటోను ముందడుగు పేపర్లో ప్రచరించడంతో పాటు ఎంపికైనా మొదటి ఐదుగురు విజేతలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ చే బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.



















